www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 22 ఫిబ్రవరి 2024

5

వైఎస్ఆర్



లోకేష్‌ను విమర్శించే స్థాయి వారికి లేదు



మాట్లాడుతున్న అక్బర్

ప్రజాశక్తి-కడప అర్బన్ : మాజీ మంత్రి కొడాలి నాని, మంత్రి గుడివాడ అమరనాథ్ లోకేష్‌ను విమర్శించే స్థాయి, అర్హత లేదని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. బుధవారం పాత బస్టాండ్‌లోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి లోకేష్ బాబు మంత్రిగా 25 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్స్, టిసిఎల్, హెచ్‌సిఎల్, జోహెూ పరిశ్రమలు పరిచయం చేస్తే కొడాలి నాని సన్నబియ్యం ఇవ్వలేక, అమరనాథ్ పరిశ్రమలు కాపాడలేక పోగ తిరిగి రాష్ట్రానికి బూతులు నేర్పిన చరిత్ర మీదన్నారు. లోకేష్ బాబు సామాజిక భాధ్యతతో యువగళం, శంఖారావంతో ద్వారా ప్రజల మన్ననలు పొందారన్నారు. సమావేశంలో మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి గగ్గటూరు నజర్, నాయకులు రూపన గుడి హుస్సేన్, బంద్రేవు గురు షరీఫ్ పాల్గొన్నారు.




చీనీ ఆకులపై పొరలా ఏర్పడిన దుమ్ము

జువారి కాలుష్య కోరల్లో రైతులు

- దుమ్ముతో పంట పొలాలకు తీవ్ర నష్టం
- మైనింగ్ కారణంగా అడుగంటిన జలవనరులు
- దిగుబడి లేదంటూ చీనీ రైతులు ఆవేదన
- పట్టని పొల్యూషన్ అధికారులు, యాజమాన్యం

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల

పరిశ్రమలు వస్తే స్థానిక ప్రజలకు ఉద్యోగ అవకాశాలతో పాటు, చుట్టుప్రక్కల ప్రాంతాల అభివృద్ధి చెందుతాయి. ఆ కారణంగా జువారి సిమెంట్ పరిశ్రమ నిర్మాణానికి మండలంలోని తుమ్మలపల్లి, వలసపల్లి, కోడూరు, పెద్దనపాడు గ్రామాల రైతులు తమ భూములను త్యాగం చేశారు. పరిశ్రమ ద్వారా ఆ గ్రామాల అభివృద్ధి ఏమో కానీ... రైతులకు మాత్రం శాపంగా మారింది. జువారి పరిశ్రమలో జరుగుతున్న మైనింగ్ ద్వారా పొలాల్లో పడే దుమ్ముతో రైతులు ఇబ్బందులు గురవుతున్నారు. మండల పరిధిలోని వలసపల్లి తుమ్మలపల్లి గ్రామాల్లో జువారి పరిశ్రమలో సున్నపురాయి కోసం చేస్తున్న బ్లాస్టింగ్ కారణంగా చీనీ చెట్లు, వేరుశనగ పంట, సజ్జల పంట, బుడ్డ శనగ పంట, ఇతరత్రా పొలాలపై తెల్లటి దుమ్ముతో పొరలుగా ఏర్పడుతోందని రైతులు పేర్కొంటున్నారు. రూ.లక్షలు ఖర్చు చేసి పంటను పండించినప్పటికీ దిగుబడి రావడం లేదని రైతులు వాపోతున్నారు. వలసపల్లి గ్రామంలో 40 నుండి 50 ఎకరాల్లో, తుమ్మలపల్లి గ్రామంలో 70 నుండి 80 ఎకరాల్లో చీనీ పంటను రైతులు పండిస్తున్నట్లు తెలిపారు. జువారి కర్మాగారంలో బ్లాస్టింగ్ ద్వారా వచ్చే దుమ్ము కారణంగా పొలాలు బీడుబారి తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్మా గారం నుండి వెలువడే దుమ్ము చీనీ చెట్ల ఆకులపై తెల్లటి పొరలాగా ఏర్పడుతోందని, దీని కారణంగా చీనీ పూత రాలిపోతోందని రైతన్నలు వాపోతున్నారు. ఇతర ఇతర గ్రామాల్లో ఎకరానికి 10 టన్నుల చీనీ పంట దిగుబడి వస్తే, రెండు గ్రామాల్లో ఎకరానికి రెండు నుండి నాలుగు టన్నులు మాత్రమే దిగుబడి వస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కర్మాగా రంలోని మైనింగ్ లోతుకు తవ్వడం కారణం గా భూగర్భంలోని నీరు దిగువ భాగం వైపు ప్రవహించడంతో పొలాల్లోని బోర్లకు నీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగా ఒక రోజుకు 40 నుండి 50 చెట్లకు మాత్రమే నీరు అంది వ్వగలుగుతున్నామని రైతులు వాపోతున్నారు. అధిక ఖర్చులు వెచ్చించి ట్యాంకర్ల ద్వారా చీనీ చెట్లకు నీటిని సర ఫరా చేస్తున్నామని రైతులు వాపోతున్నారు. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసిన దిగుబడి రాకపోవడంతో ఆర్థికంగా చితికిపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఇంతటి సమస్యను ఎదుర్కొంటున్న పొల్యూషన్ అధికారులు ఇటువైపు తొంగి చూడలేదని రైతులు మండిపడుతున్నారు. ఈ సమస్యపై త్వరలో జిల్లా కలెక్టర్ ను కలుస్తున్నట్లు మరియు స్పందనలో ఫిర్యాదు చేయనున్నట్లు రైతులు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. జువారి యాజమాన్యానికి ఎన్నిసార్లు సమస్యలు వివరించిన పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా సమస్యపై దృష్టి సారించి పరిష్కారం చూపాలని యాజమాన్యాన్ని రైతులు వేడుకుంటున్నారు.



తుమ్మలపల్లెలో సాగులో ఉన్న చీనీ పంట

రైతులకు న్యాయం చేయాలి



జువారి కర్మాగారం నుండి వెలువడే దుమ్ముతో చీనీ రైతుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. పెట్టుబడి వ్యయం అధికమవుతోంది. దిగుబడి లేక రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. జువారి యాజమాన్యానికి ఎన్నిసార్లు చెప్పినా చూద్దామంటూ దాటవేస్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదు.పొల్యూషన్ అధికారులు, కలెక్టర్ సమస్యపై స్పందించి రైతులకు న్యాయం చేయాలి.

- మురళీమోహన్‌రెడ్డి, రైతు, తుమ్మలపల్లి.

తగ్గిపోయిన భూగర్భజలాలు



జువారి కర్మాగారంలో మైనింగ్ లోతుగా చేయడం కారణంగా భూగర్భంలో నీరు దిగువకు ప్రవహించడంతో పొలాల్లో ఏర్పాటు చేసుకున్న బోర్లలో నీరు అందడం లేదు. భూగర్భంలో జలాలు లేకుండా పోతున్నాయి. నీరు లేక పొలాలు బీడు వారుతున్నాయి. ఉన్న నీరు కూడా కలుషితం కావడంతో చెట్లు చనిపోతున్నాయి. నీరు,దుమ్ము సమస్య కారణంగా దిగుబడి లేక రైతులు నష్టపోతున్నారు.

- వెంకటరామిరెడ్డి, రైతు, వలసపల్లి.

దిగుబడి లేక ఆర్థిక ఇబ్బందులు



నాలుగున్నర ఎకరాల్లో చీనీ చెట్లు, నూగు, ఇతరత్రా పంటలను పండిస్తున్నా. దుమ్ము కారణంగా పైరు రావడం లేదు. క్వారీ కారణంగా నీరు కలుషితమయ్యాయి. పంటలపై పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదు. అప్పులు చేస్తూ పంటలు పండిస్తూ ఇబ్బందులు పడుతున్నాం. అప్పుల వారి నుంచి ఒత్తిళ్లు ఎక్కువగా ఉన్నాయి. తమను ప్రభుతం ఆదుకోవాలి.

- బ్రహ్మయ్య, రైతు, తుమ్మలపల్లి.

ఆత్మీయమా..అల్టిమేటమా!

- రాయచోటి టిడిపిలో నాటకీయ పరిణామాలు
- వరుస సమావేశాలతో ఆర్ఆర్ హల్‌చల్
- టికెట్ వేటలో వ్యూహాత్మక ఎత్తుగడల్లో నేతలు
- టిడిపి శ్రేణుల్లో గందరగోళం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

రాయచోటి రాజకీయం ఆసక్తికర మలుపులు తీసుకుంటోంది. టికెట్ వేటలో నాదంటే నాది పైచేయి అనే ఎత్తుగడలతో రాజకీయం వేడెక్కుతోంది. టికెట్ వేటలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, గడికోట ద్వారకనాథరెడ్డి, ఆర్,రమేష్‌రెడ్డి, సుగవాసి ప్రసాద్ బాబు వ్యూహాత్మక ఎత్తుగడల్లో నిమగ్నమయ్యారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు టికెట్ పట్ల స్పష్టత ఇవ్వకపోవడం గందర గోళానికి దారితీస్తోంది. ఇప్పటివరకు అసెంబ్లీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌రెడ్డికి టికెట్ పట్ల భరోసా ఉండేది. రాయ చోటి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో తనదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలతో దగ్గరగా, సన్ని హితంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. 20 రోజుల నుంచి రాయచోటి టికెట్ రేసులోకి పలు వురి పేర్లు అనూ హ్యంగా తెరపైకి రావడం, వారికి అను కూలమైన పరిణామాలు చోటుచేసుకుంటుండడంతో అసహనం పెల్లు బికినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఇన్‌ఛార్జి ఆర్,రమేష్‌రెడ్డి లక్కిరెడ్డిపల్లి, రామా పురం మండలాల్లో ఆత్మీయ సమావేశాల పేరుతో ఒత్తిడి రాజకీయా నికి తెరతీయడం ఆసక్తికరంగా మారింది. ఇందులో టిడిపి అధి ష్టానంపై ఒత్తిడి పెంచడమా, టికెట్ లభించే అవకాశం లేదనే సమాచారంతో అల్టిమేటమ్ చేయడమా, తన దారి తాను చూసుకునే రాజకీయం నెరపడమా అనే భిన్న కోణాల్లో రాజకీయ చదరంగానికి తెర తీసినట్లు తెలుస్తోంది. ఇటీవల మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాధరెడ్డి రాయచోటి కేంద్రంగా భారీ డిన్నర్‌ను ఏర్పాటు చేయడం, ఆపేరుతో అనుచరులు, కార్యకర్తలను సమీ కరించే ప్రయత్నం చేయడం, అంతకు ముందు టిడిపి టికెట్ తనకు ఇచ్చారనే పేరుతో రాంప్రసాద్‌రెడ్డి సామాజిక మాధ్యమాల్లో లీకులివ్వడం, అనుచరులతో బాణాసంచా కాల్చడం వంటి కార్య కలాపాలు సాగించడం వంటి పరిణామాలు ఆందోళన కలిగించి ఉంటాయ నడంతో సందేహం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో రాంప్రసాద్‌రెడ్డికే టికెట్ ఖరార వుతుందని చర్చ జోరుగా నడుస్తోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో అసెంబ్లీ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న రమేష్‌రెడ్డి తనను నిర్లక్ష్యం చేయడంపై కినుక వహించి నట్లు సమాచారం. ఈనేపథ్యంలో వరుసగా ఆత్మీయ సమావేశాలు నిర్వ హించిన అనంతరం పార్టీ మారతారనే ప్రచారం సాగుతోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో రాయచోటి టికెట్ ఎటువంటి మలుపులు తీసుకుంటుందో, పార్టీకి ఏమేరకు నష్టం వాటిల్లు తుందో ననే ఆందోళన శ్రేణుల్లో నెలకొంది. దీనిపై ఇటీవల ఆయన మీడి యాతో మాట్లాడుతూ తాను పార్టీ మారుతారని వస్తున్న వార్తల పట్ల మాట్లాడుతూ తాను పార్టీ మారే ప్రసక్తే లేదని, అటువంటి పరిస్థితి ఎదురైతే ఆలో చిస్తానని పేర్కొనడం ప్రాప్తకాలజ్ఞతను తలపి స్తోందని చెప్పవచ్చు. తనపై అధిష్టానానికి తప్పుడు ఫిర్యాదులు చేశారని, పార్టీ మారుతున్నాననే తప్పుడు ప్రచారాన్ని నమ్మ రాదని వివరణ ఇచ్చే ప్రయత్నం చేయడం గమనార్హం. ఎన్నికలకు తక్కువ వ్యవధి ఉండడం వల్లే ఆత్మీయ సమావేశాలు నిర్వహించానని చెప్పడం విశేషం. ఏదేమైనా టిడిపి అధిష్టానం రాయచోటి బరిలో ఎవరిని అభ్యర్థిగా నిలుపుతుంది, సంతృప్తులను ఎలా బుజ్జగించి దారి తెస్తుందో వేచి చూడాల్సి ఉంది.

> **రాయచోటి రాజకీయం ఉత్కంఠను కలిగిస్తోంది. ప్రతిపక్ష టిడిపిలోని నలుగురు ఆశావహులు టికెట్ కోసం వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. వీరిలో ఒకరు పార్టీ టికెట్‌పై తనకు హామీ ఇచ్చిందనే పేరుతో సోషల్ మీడియా వేదికగా హల్‌చల్ చేయగా, మరొకరు భారీ డిన్నర్‌ను ఏర్పాటు చేయడం, తాజాగా మరొకరు టికెట్ పట్ల హామీ లభించని నేపథ్యంలో ఆత్మీయ సమావేశాల పేరుతో అల్టిమేటమ్ తరహా రాజకీయాన్ని నెరపుతుండడం ఆసక్తిని కలిగి స్తోంది. ఇలా ఎవరికి వారు వ్యూహాత్మక రాజకీయాలు నెరుపుతుండ డంతో టిడిపి శ్రేణుల్లో గందరగోళం నెలకొంది.**

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

- ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

ప్రజాశక్తి-కడప

ఆంధ్ర రాష్ట్ర పితామహుడు అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక గోకుల్ సర్కిల్ వద్ద 25వ డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణరావు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 15 అడుగుల కాంస్య విగ్రహాన్ని నగర మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎం.రామ చంద్రారెడ్డిలతో కలిసి అంజాద్‌బాషా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కడప నగరాభివృద్ధిలో భాగంగా ఎన్నడూ లేని, ఎవరూ ఆలోచించలేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత కడప నగర రూపురేఖలు మార్చే అంశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. సురేష్‌బాబు మాట్లాడుతూ నగరాన్ని రూ.2500 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత అభివృద్ధి జరగలేదని తెలిపారు. ఎమ్మెల్సీ ఎం.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలోని అభివృద్ధి సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్‌కుమార్, కార్పొరేటర్లు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రాకేష్ చంద్ర, ఆర్యవైశ్య సంఘం గుప్ప చంద్రశేఖర్, మునగ శ్రీనివాసులు యనమల రమణయ్య, ముల్లంగి కృష్ణమూర్తి, పలుకు సుబ్బరాయుడు, నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, జయచంద్రారెడ్డి, సుభాన్‌బాషా, పస్తం అంజి, సిహెచ్ సునీల్ కుమార్, అబ్దుల్ రౌఫ్, సుబ్బమ్మ, నసీమా సుల్తాన్ పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి

చెరువులు, వంకలను కాపాడండి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-బద్వేలు : పట్టణంలోని చెరువులు, మోరీలు, వంకలను సైతం లెక్కచే యకుండా ఆక్రమించుకుంటున్న భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్‌డిఒకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందరంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ పట్టణంలో విచ్చలవిడిగా భూ కబ్జాదారులు చెరువులను మోరీలు వాగులను సైతం ఆక్రమించుకొని నిర్మాణాలను చేపడుతున్నారని వారి పైన రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. ఐలమ్మ కాలనీ చెరువు చుట్టూ ఫినిషింగ్ వేసి చెరువును కాపాడాలని రోజురోజుకు కబ్జాదారులు ఆక్రమించడం వల్ల చెరువులు అంతరించే ప్రమాదం ఉందని చెప్పారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్, బద్వేల్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.ఓబుల్‌రెడ్డి, యు.బాల గురవయ్య, నాయకులు ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్, రమణారెడ్డి, ముస్తఫా, నరసింహ, వెంకటరమణ పాల్గొన్నారు.

విష్ణుప్రీతంరెడ్డికి ముందస్తు నోటీసు

ప్రజాశక్తి - కడప : డిఎస్‌సి పోస్టులు అధిక సంఖ్యలో విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 22న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై విష్ణు ప్రీతంరెడ్డికి చిన్నచౌక్ పోలీసులు ముందస్తు నోటీసులు జారీ చేశారు. ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ఈ నోటీసులు పోలీసులు జారీ చేశారు.

ఆంధ్రా, రైల్వేస్ మ్యాచ్ డ్రా

ప్రజాశక్తి-కడప : కడపలోని ఎసిఎ స్టేడియంలో సి.కె.నాయుడు ట్రోఫీలో భాగంగా నాలుగు రోజులుగా జరిగిన ఆంధ్ర, రైల్వేస్ జట్ల మధ్య మ్యాచ్ డ్రాగా ముగిసింది. 3 వికెట్ల నష్టానికి 638 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన రైల్వేస్ జట్టు 231.0 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 865 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఆ జట్టులోని అన్స్ యాదవ్ 268, అంచిత్ యాదవ్ 133, తౌఫిక్ ఉద్దీన్ 87 పరుగులు చేశారు. ఆంధ్ర జట్టులోని టి.వంశీకృష్ణ 2, టి.విజయ్ 2, వై.వాసు 2 వికెట్లు తీసుకున్నారు. ఈ మ్యాచ్‌లో ఆంధ్రా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 378 పరుగులు చేసింది. రైల్వేస్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 865 పరుగులు చేసింది. మ్యాచ్ డ్రాగా ముగిసింది. కాగా మొదటి ఇన్నింగ్స్‌లో రైల్వేస్ జట్టు ఆధిక్యత సాధించింది.

వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-కడప అర్బన్ : యోగివేమన విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం యూనిట్-9 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శివాజీనగర్ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు సేవా కార్యక్రమాలు చక్కగా నిర్వహిస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ వెంకట రామిరెడ్డి, దంతవైద్య నిపుణులు డాక్టర్ రవితేజ, వైద్య సహాయకులు రెడ్డిబాష ఆరోగ్య సలహాలు అందజేశారు.

డిఇఓ అనురాధకు సత్కారం

ప్రజాశక్తి కడప అర్బన్ : డిఇఓ అనురాధను ఆంధ్రప్రదేశ్ మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తరపున సయ్యద్ గౌస్ పీర్, మునీర్ అహ్మద్, మఖ్బూల్ సత్కరించారు. కార్యక్రమంలో పీస్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, ఇక్రా ఇంగ్లీష్ మీడియం స్కూల్, బిలాల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, అస్సాలిహాత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, అల్ మదీనా ఇంగ్లీష్ మీడియం స్కూల్, మహమూద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.



డిఇఓకు బొకే అందజేస్తున్న గౌస్ పీర్

అమ్మ భాషతోనే జాతి మనుగడ : 'గానుగపెంట'


ప్రజాశక్తి-కడప అర్బన్

పరభాషా మోజులో పాలకులూ, ప్రజలు మాతృభాషలో నిర్లక్ష్యం చేస్తున్నారని తెలుగు భాషా వికాస సమితి జిల్లా అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవ సందర్భంగా ఆకవైత్రి మల్ల సాహితీ పీఠం ఆధ్వర్యంలో నగరంలోని విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో తెలుగు తల్లికి జోహార్లు తెలుగు భాషకు జేజేలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు భాషాభిమానులు సుబ్బరాయుడు, శ్రీరామమూర్తి, రాయుడు, హుస్సేన్, అబ్దుల్, లక్ష్మణ్ పాల్గొన్నారు. **అధికార భాషా సంఘం సభ్యులకి సత్కారం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాష సంఘం సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్యను రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైవీయూ పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ పేరుకే పదవి అన్న చందంగా ఉండిపోకుండా వెంకటయ్య తన పరిధిలో తెలుగు భాష అమలు రక్షణ కోసం విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయలసీమ టూరిజం సంస్థ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధనరాజు, సంస్థ సభ్యులు డేవిడ్, బాబు, సతీష్, మధు బాబు పాల్గొన్నారు. వెంకటయ్యను ఇతర అతిథులతో కలిసి ఘనంగా సత్కరించారు. **కెఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో...** ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాతృ భాషా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.రత్నమ్మ, సమన్వయ కర్తగా డి.ప్రభావతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.ఆర్.జాన్ దేవానంద్ పాల్గొన్నారు. **చెన్నూరు :** మండలంలోని చిన్నమాచుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కర్నూలు జిల్లా దిన్నదేవరపాడు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న కవి డాక్టర్ చిన్నావుల వెంకట రాజారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు వై.అరుణ కుమారి, పాఠశాల తెలుగు భాషోపాధ్యాయులు పి.పార్థసారధి మాట్లాడారు. విద్యార్థుల పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వెంకటయ్యను సన్మానిస్తున్న అభిమానులు

ఘనంగా ఆర్ట్స్ కాలేజీ స్నాతకోత్సవం



గ్రాడ్యుయేషన్ పట్టాలు అందుకున్న ఆర్ట్స్ కాలేజి విద్యార్థులు

ప్రజాశక్తి - కడప

కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో బుధవారం రెండవ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వైవీయూ విసి ఆచార్య చింతా సుధాకర్ చేతుల మీదుగా 2022-23 విద్యా సంవత్సరంలో డిగ్రీ చదివి ఉత్తీర్ణులైన 381 మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టా ప్రమాణం చేయించి, వారందరికీ డిగ్రీ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ కెరీర్‌పై దృష్టి సారించాలని, ఉన్నత చదువులు చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాం క్షించారు. కళాశాల విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. విద్యార్థులందరూ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని పోటీ ప్రపంచంలో కొత్త అవకాశాలను పొందాలన్నారు. ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్‌రెడ్డి కళాశాల నివేదికను చదివి వినిపించారు. ఈ సంవత్సరం తమ కళాశాల విద్యార్థులు 30 మంది బంగారు పతకాలు సాధించినట్లు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైవీయూ రిజిస్టార్ ఆచార్య వెంకట సుబ్బయ్య, ఆర్‌జెడి డాక్టర్ నాగలింగారెడ్డి, డాక్టర్ బాబు, ఎజిఒ తులసి మస్తానయ్య, అధికారులు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను కాపాడాలి

ప్రజాశక్తి-కడప అర్బన్

రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛను కాపాడాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని అంబేద్కర్ సర్కిల్‌లో పత్రికా స్వేచ్ఛను కాపాడాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. జగన్ దిష్టిబొమ్మ దహనం చేయడానికి ప్రయత్నించిన టిడిపి శ్రేణులు, జర్నలిస్టులను చిన్నచౌక్ పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు గోవర్ధన్‌రెడ్డి, పిరయ్య, జనసేన నాయకులు మాలేశివ, జర్నలిస్టులు పాల్గొన్నారు. **దాడిని ఖండిస్తున్నాం: డివైఎఫ్ఐ....**కర్నూలు ఈనాడు కార్యాలయంపై పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అనుచరులు దాడిచేసి, వీరంగం సృష్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు ఒక ప్రకటనలో తెలిపారు. **పోరుమామిళ్ల :** జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి అన్నారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ప్రేమ్, చారి, నాగేంద్ర, బాష, అజయ్ పాల్గొన్నారు.

సమన్వయంతో కలిసికట్టుగా పనిచేద్దాం

ప్రజాశక్తి-కలసపాడు

రానున్న 2024 సార్వత్రిక సాధారణ ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గంలో సమన్వయంతో కలిసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి కుమారుడు ఆదిత్యరెడ్డి తెలిపారు. బుధవారం గోవిందరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్‌కట్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి అంకన గురివిరెడ్డి, ఎంపిపి బోధనబోయిన నిర్మల నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు సగిలి, సుదర్శన్, సింగల్ విండో అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, రాజుపాలెం సర్పంచ్ సుధా రామకృష్ణారెడ్డి, ఉప మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, మండల జెఎసి కన్వీనర్ చిత్త, రాజశేఖర్‌రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షులు రమేష్ బాబు పాల్గొన్నారు.

వాలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి-గోపవరం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం వాలంటీర్లను ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ప్రభుత్వ సలహాదారులు నాగార్జునరెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రజినీకాంత్, జడ్‌పిటిసి చిన్నపోల్‌రెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రమణమ్మ, నాయకులు ఆదిత్యరెడ్డి, ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - బద్వేలు

బిసి సంక్షేమ వసతి గృహాల్లోని సమస్యలను పరిష్కరించాలని బిసి సంక్షేమ శాఖ అధికారి రెడ్డిబాబును జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి, వాల్మీకి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్, శ్రీనివాసులు కోరారు. విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందని, వసతి సౌకర్యాల లోపాలున్నాయని, డైట్, కాస్మోటిక్స్ ఛార్జీల బకా యిలు సక్రమంగా చెల్లించాలని, వసతి గృహాల్లో దోమల బెడద నివా రణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా విద్యార్థి కన్వీనర్ మణి కుమార్, అధ్యక్షులు షేక్ యూసుఫ్, ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ అహ్మద్ పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చెన్నూరు

మండలం కొండపేటలో ఎస్‌సి కాలనీకి చెందిన బత్తిన ఎలీషా మృతి చెందినమ విషయం తెలుసుకున్న జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి వెంటనే స్పందించి రవీంద్రనాథ్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.ఐదు వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్, ఎంపిటిసి నాగిరెడ్డి, మాజీ ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, కన్వీనర్ నరసింహారెడ్డి, సచివాలయం కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి

ప్రజాశక్తి-కడప

రానున్న సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల నియమావళిని తూచా తప్పక పాటించి సహకారం అందించాలని కలెక్టర్ వి.విజయ్‌రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డ్ మీటింగ్ హాలులో ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యతతో కూడినవని, ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర ఎంతవుందో రాజకీయ పార్టీల నుండి కూడా అంతే సహకారం అవసరం ఉందన్నారు. సమావేశంలో కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఒ గంగాధర్ గౌడ్, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ధనుంజయ, రాజకీయ పార్టీ ప్రతినిధులు లక్ష్మణరావు, దానం, మనోహర్, పాల్ సుధాకర్, శ్రీనివాసులు, హరిప్రసాద్, మల్లికార్జున పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయండి : సలావుద్దీన్

ప్రజాశక్తి-కడప అర్బన్

రాజ్యాంగ హక్కులను కాపాడుకునేందుకు, దేశాన్ని ఆరెస్సెస్, బిజెపిలను కబంధహస్తాల నుంచి పరిరక్షించుకునేందుకు, అన్నివర్గాల ప్రజలను ఏకతాటిపై తెచ్చి ఈవిఎంలు వద్దు బ్యాలెట్ పేపర్లే ముద్దు అనే నినాదంతో పోరాటం సాగించేందుకు ముందుకురావాలని సంఘ సేవకులు, స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ సలావుద్దీన్ పిలుపునిచ్చారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ యూఎస్ మహల్‌లో ఈ నెల 23వ తేదీ ఇవిఎం హటావో దేశ్ బచావో సభను జయప్రదం చేయాలన్నారు. నగరంలోని అన్నివర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : మాధవి

ప్రజాశక్తి-కడప అర్బన్

వైసిపి పాలనతో అధోగతి పాలైన రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిందేనని కడప నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాధవి అన్నారు. 32వ డివిజన్ గడ్డి బజార్లో బుధవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన నాయకులు, తిరిగి గెలవడానికి చూస్తున్నారని, మరో మారు నమ్మి మోసపోవద్దని కోరారు. అధికారంలోకి టిడిపి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నగర బిసి నాయకులు బి. శ్రీధర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని మండిపడ్డారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, బుఖారి, సాయి, శ్రీధర్, జావేద్, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న భాషాభిమానులు

మాతృభాషను సంరక్షించుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

అమ్మను ఆదరించాలి అమ్మభాష (మాతృభాష)ను సంరక్షించుకోవాలని జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం అధికార భాష సంఘం రాష్ట్ర సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య తెలిపారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. స్థానిక గాంధీ పార్కులోని తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమిళులకు, కన్నడిగులకు ఉన్న భాషాభిమానం తెలుగు ప్రజలకు లేకపోవడం శోచనీయం అన్నారు. కనీసం తెలుగులో బోర్డులు పెట్టమని అధికారులను పలుదఫాలుగా అడిగినా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తెలుగు భాషకు సేవ చేయా లన్నారు. తెలుగు తల్లిని స్మరించుకోవడం అవసరమన్నారు. ఈ తరం పిల్లలకు తెలుగు భాష పట్ల ప్రేమను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు భాషాభిమానులు తెలుగు కోసం మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తాము ఆజన్మాంతం తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సాహితీ మిత్రులు కొత్తపల్లి శీను, కాశీవరపు వెంకటసుబ్బయ్య, ఆరవేటి రాజా, కంభం పాములేటి, కాలే దేవానంద్, సుబ్బారావు, బాలగంగాధర్ పాల్గొన్నారు.

ఉచిత సంతాన సాఫల్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - వేంపల్లె

పట్టణంలోని డివి సుబ్బారెడ్డి మెడికల్ స్టోర్స్‌లో బుధవారం నిర్వహించిన ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. కడప నగరంలోని మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి సంతానలేమితో బాధపడుతున్న 37 మంది దంపతులు హాజరయ్యారు. ప్రముఖ ఐవిఎఫ్ స్పెషలిస్ట్, ల్యాప్రో స్కోపిక్ సర్జన్ డాక్టర్ వై.ప్రమోద వారిని ఉచితంగా పరీక్షించి, కౌన్సిలింగ్ ఇచ్చారు. మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ జనరల్ మేనేజర్ ఎస్.వనజ, శిబిరం నిర్వాహకులు డివి సుబ్బారెడ్డి, సిబ్బంది పవన్, శీను, పూర్ణారెడ్డి, గంగా పాల్గొన్నారు.

టిడిపిలో 50 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - పెద్దముడియం

మండలంలోని శుద్దపల్లె గ్రామంలో బుధవారం జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డి సమక్షంలో 50కుటుంబాలు టిడిపిలో చేరాయి. గ్రామంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. భూపేష్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో టిడిపిలో చేరే వారి సంఖ్య పెరుగుతోందన్నారు. అందరికీ ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. టిడిపిలో చేరిన వారు తిమ్మారెడ్డి, బయపురెడ్డి, మహబూబ్ బాషా, లక్ష్మిరెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అమీర్‌బాషా, నాగేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శివరామిరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, రజాక్, మహబూబ్ బాషా, బైరెడ్డి వెంకటరెడ్డి, వెంకటరామిరెడ్డి, వెంక రెడ్డి, ఎద్దుల చక్రపాణిరెడ్డి, శ్రీనివాసులురెడ్డితోపాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి యూత్, బయపు రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే క్రిమినల్ కేసులు

- డిఎస్‌పి వంశీధర్‌గౌడ్ హెచ్చరిక

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో మున్సిపల్, పంచాయతీ అధికారుల అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మైదుకూరు డిఎస్‌పి వంశీధర్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఫ్లెక్సీల ఏర్పాటుకు సంబంధిత అధికారుల నుండి అనుమతి పొందిన చోట మాత్రమే వాటిని నెలకొల్పాలని తెలిపారు. విద్వేషాలు రగిల్చేలా ఫ్లెక్సీలు ఉండకూడదన్నారు. మోటర్ సైకిల్, ఆటో, కార్ ర్యాలీలకు అనుమతి లేదన్నారు. ముందస్తు అనుమతితో సాధారణ నడక ర్యాలీలకు మాత్రమే నిబంధనల మేరకు అనుమతిస్తామన్నారు. నిర్వాహకులు పోలీసు అధికారుల నుండి అనుమతి పొందిన తేదీ, సమయం, రూట్‌లోనే వెళ్లాలన్నారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదని తెలిపారు. ర్యాలీలలో ఇతరులకు హాని కలిగించే ఎలాంటి వస్తువులు తీసుకెళ్లడం చట్టరీత్యా నేరమన్నారు. ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులు ఇచ్చే సూచనలు పాటించాలని డిఎస్‌పి నిర్వాహకులకు సూచించారు.

డిజెలకు అనుమతి లేదు

బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి కార్యక్రమాల్లో కూడా డిజెలకు అనుమతి లేదని మైదుకూరు డిఎస్‌పి వంశీధర్‌గౌడ్ పేర్కొన్నారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు నడచుకోవాలని సూచించారు. నిర్ణీత ప్రమాణాల డెసిబుల్‌లోపు మాత్రమే ధ్వని వచ్చేలా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులపైనే ఉంటుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కూళ్లు, హాస్పిటల్, ప్రార్ధనా స్థలాల వద్ద (సైలెన్స్ జోన్స్) ఎట్టి పరిస్థితిలో మైక్, లౌడ్ స్పీకర్ వినియోగించకూడదని తెలిపారు. రాత్రి 10 నుండి ఉదయం 6 గంటల మధ్య ఎలాంటి వాయిద్య పరికరాలు, స్పీకర్లు, మైక్‌లు వాడకూడదని సుప్రీం కోర్టు మార్గ దర్శకాల్లో ఆదేశించారని తెలిపారు. ఆయా సూచనలను మైదుకూరు పోలీసు ఉప మండల పరిధిలో ప్రతి ఒక్కరూ పాటిస్తూ ప్రజల శాంతి భద్రతలను సమర్ధంగా నిర్వహించుటలో సహకరించాలని డిఎస్‌పి కోరారు.

వైసిపి సభ్యత్వానికి, కౌన్సిలర్ పదవికి మునీర్ రాజీనామా

ప్రొద్దుటూరు : ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ రాజకీయాల్లో మునుపెన్నడూ లేని విధంగా మార్పులు చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. వైసిపి అసంతృప్త నేతలలో ఒకరైన 19వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మునీర్ తన పార్టీ సభ్యత్వంతోపాటు కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బుధవారం సాయంత్రం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతకాలంగా తన వార్డులో అభివృద్ధి పనులు ఉద్దేశపూర్వకంగా నిలిపివేశారన్నారు. తనను నమ్ముకొని మద్దతు తెలిపిన ప్రజలకు నష్టం జరుగుతోందన్నారు. తన వార్డులో తనకు విలువలేకుండా ఇన్‌ఛార్జిని నియమించారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండున్నరేళ్లుగా పరిస్థితి ఇలాగే ఉన్నప్పటికీ ఓపికతో ఎదురు చూశానన్నారు. పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించకపోవడంతో తప్పని పరిస్థితిలో రాజీనామ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని అన్నారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు సురేష్‌బాబుకు పంపుతానని మునీర్ తెలిపారు.

వాలంటీర్ వ్యవస్థతో సమూల మార్పులు

సింహాద్రిపురం : రాష్ట్ర ప్రభుత్వం గ్రామ వాలంటరీ వ్యవస్థతో సమూల మార్పులు తీసు కొచ్చిందని వైసిపి తొండూరు మండల ఇన్‌ఛార్జి వైఎస్ మదన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంపిడిఒ కార్యా లయంలో వాలంటీర్లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. వైసిపి మండల కన్వీనర్ దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర నెట్ క్యాప్ డైరెక్టర్ కిషోర్ కుమార్‌రెడ్డి, ఎంపిడిఒ సల్మాన్‌రాజ్ పాల్గొన్నారు.

పిహెచ్‌సి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నక్కలదిన్నె పిహెచ్‌సి ప్రారంభోత్సవంలో కలెక్టర్ విజయ్‌రామరాజు, ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి



పిహెచ్‌సి నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

పిహెచ్‌సి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజయ్‌రామరాజు, ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలో రూ.2.48 కోట్లతో నిర్మించిన నూతన పిహెచ్‌సి భవనాలను బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేందుకు ప్రతి మండలానికి రెండు పిహెచ్‌సిలు ఉండేలా చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందులో భాగంగా నక్కలదిన్నె గ్రామానికి నూతన పిహెచ్‌సి మంజూరైందన్నారు. ఇప్పటికే ఇద్దరు వైద్యులను, సిబ్బందిని నియమించామన్నారు. అన్ని రకాల వసతులతో పిహెచ్‌సిని నిర్మించామన్నారు. ఇంకా అవసరమైన సామగ్రి, ఇతర చిన్నపాటి సమస్యలను వారం రోజుల్లో ఏర్పాటు చేస్తామన్నారు. పిహెచ్‌సి నిర్మాణానికి స్థలాన్ని ఉచితంగా అందజేసిన పశ్చిమగోదావరి జాయింట్ కలెక్టర్ రామ సుందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి, ఎంపిపి టి.లక్ష్మమయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, జిల్లా వైద్యాధికారి నాగరాజు, ఆర్‌అండ్‌బి ఎస్‌సి పి.మహేశ్వర్‌రెడ్డి, ఇఇ డివి నరసింహారెడ్డి, డిఇ కంబగిరి, తహశీల్దార్ భూషణం, ఎంపిడిఒ మహబూబ్ బీ, ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, ఎఇ దాదాబాషా, వైద్య ఆరోగ్యశాఖ ఎపిడమాలజిస్ట్ ఖాజా మొహిద్దీన్, కాంట్రాక్టర్ పాణ్యం నాగమణిరెడ్డి, సంఘన హరినాథ్ రెడ్డి, జడ్పిటిసి భర్త శాంతరాజు, డిప్యూటీ డిఎంహెచ్ఒ మల్లేష్, వైద్యులు రాజేష్ కుమార్, శ్రీవాణి, కావ్య మాధురి, ఓబులేష్, మాజీ కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోముల మహేశ్వర్‌రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

బాలవేమారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

మండలంలోని పెద్దగురువలూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సింగిల్‌విండో చైర్మన్ పాలగిరి వేమారెడ్డి సోదరుడు బాల వేమారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నాగిరెడ్డి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపిపి టి.లక్ష్మమయ్య, వెంకటరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

యువనేతగా ఎదిగిన పాపయ్య యాదవ్

విద్యార్థి దశ నుంచి రాజకీయాల వైపు.. వైసిపి జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా నియామకం

ప్రజాశక్తి - పులివెందుల

వైసిపి జిల్లా యువజన విభాగం నాయకుడిగా నల్లపురెడ్డిపల్లికి చెందిన దంపెట్ల పాపయ్య యాదవ్ నియమితులయ్యారు. ఆయన అనతి కాలంలోనే ఉన్నత స్థాయికి చేరుకోగలిగారు. ఇటీవల వైసిపి జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా పార్టీ అధిష్టానం నియమించింది. గతంలో విద్యార్థి దశ నుంచే ఎస్ఎఫ్ఐ విభాగంలో నియోజవర్గ కార్యదర్శిగా పనిచేసి విద్యార్థి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అనంతరం పత్రికా రంగంలో పనిచేసి అందరి మన్ననలు పొందారు. కాంట్రాక్టర్‌గా రాష్ట్రస్థాయిలోనే కాంట్రాక్ట్ అసోసియేషన్‌లో ఇసి మెంబర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. గత టర్మ్‌లో తండ్రి వెంగముని పులివెందుల జెడ్పిటిసిగా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. అనంతరం వైసిపిలో రూరల్ మండలంలో యువ నాయకుడుగా కీలకంగా నిర్వహిస్తూ వస్తున్నారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. అధిష్టానం తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభ్యున్నతికి పాటుపడతానని ఆయన తెలిపారు. తనకు పదవికి రావడానికి సహకరించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి, వైసిపి మండల పరిశీలకుడు బలరామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



సిఎం జగన్‌తో పాపయ్య యాదవ్

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



బిటెక్ రవికి హారతులిచ్చిన మహిళలు

ప్రజాశక్తి - వేంపల్లె

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలోని ప్రియతోట, రెడ్డయ్య కాలనీ ప్రాంతంలో వీరబద్ర, విజయ్, ఆనంద్, సుధాకర్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న వైఫల్యాలను వివరిస్తూ.. టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. రెండు నెలల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అప్పుడు వేంపల్లెలో ఉన్న సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో అభివృద్ధి వైపు అడుగులు వేసే చంద్రబాబును ప్రజలు గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, పులివెందుల జనసేనా ఇన్‌ఛార్జి హరీష్, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, జయచంద్రారెడ్డి, ఎస్వీ రమణ, తెలంగాణ వలి, రామగంగిరెడ్డి, రెడ్డి కిషోర్, డివి సుబ్బారెడ్డి, మహమ్మద్, డక్కా రమేష్, మడక శ్రీనివాసులు, జగన్నాథరెడ్డి, వేమకుమార్, జబిబుల్లా, రామాంజనేయురెడ్డి, గోగుల మల్లికార్జున, బాలకృష్ణారెడ్డి, ఫయాజ్ బాషా, కత్తులూరు నాగ సుబ్బయ్య, కత్తులూరు మల్లికార్జున, గొటూరు నాగభూషణం, అల్లాబకష్, గోపాల్‌రెడ్డి, పలువురు టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

అవకాశమిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి : 'పుట్టా'

ప్రజాశక్తి - చాపాడు

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మైదుకూరు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన చాపాడు హర్ష కాంప్లెక్స్‌లో బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పుట్టా మాట్లాడుతూ మండలంలో అన్ని పంచాయతీల్లో మెజారిటీ తెచ్చి చాపాడు మండలాన్ని నియోజకవర్గంలో మొదటి స్థానంలో నిలబెట్టాలన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరుగుతూ పార్టీ మినీమేనిఫెస్టో పథకాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పల్లవోలు సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి వైవి సుబ్బారెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మేకల బాబు, సుదర్శన్, నారపురెడ్డి, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్

జనసందోహం చూసి బిటెక్ రవికి మతిభ్రమించింది



మాట్లాడుతున్న వైసిపి మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రాప్తాడులో జరిగిన సిద్ధం బహిరంగ సభకు వచ్చిన జన సందోహాన్ని చూసి టిడిపి పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డికి, టిడిపి నాయకులకు పిచ్చి పట్టిందని వైసిపి మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, హజ్ హౌస్ డైరెక్టర్ మునీర్ పేర్కొన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ సొంతంగా పార్టీ పెట్టి అధికారంలోకి వచ్చిన వ్యక్తులు జగన్‌రెడ్డి, ఎన్టీఆర్ మాత్రమే అన్నారు. పులివెందుల ప్రజలు వైఎస్ కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటారన్నారు. ప్రజలు వైఎస్ కుటుంబాన్ని ఆదర్శించడం వల్లే ఇద్దరు ముఖ్యమంత్రులు అయ్యారని, ఈ విషయాన్ని టిడిపి నాయకులు గ్రహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని పార్టీల నాయకులు తమ పులివెందుల వాసి ముఖ్యమంత్రి అని గర్వంగా చెప్పుకునేలా జగన్ ఖ్యాతిని పెంచారని తెలిపారు. సిఎం జగన్ నాలుగున్నర సంవత్సరాల్లో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. కుటుంబానికి మేలు చేసింటేనే ఓటు వేయమని సిద్ధం సభలో ప్రజలను కోరినట్లు చెప్పారు. మండలంలో వైఎస్ రాజశేఖరరెడ్డి, జగన్ సిఎం హోదాలో ఎంతో చేశారన్నారు. జగన్ సిఎం కావడంతో వేంపల్లెలో రోడ్ల విస్తరణ పనులతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. మండల కేంద్రంలోనే కోట్లాది రూపాయలతో జగన్ నాయకత్వంలో పనులు జరుగుతున్న విషయాన్ని బిటెక్ రవి గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఈసారి ఎన్నికల్లో సిఎం జగన్, ఎంపీ అవినాష్‌రెడ్డిలకు 17 వేలు మెజార్టీ వస్తుందని తెలిపారు. సమావేశంలో ఎంపిపి లక్ష్మి గాయత్రి, వైసిపి యూత్ మండల కన్వీనర్ రవిశంకర్ గౌడ్, ఎంపిటిసిలు మణి గోపాల్‌రెడ్డి, కటిక చంద్రశేఖర్, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, అసానయ్య, హబీబ్, నిసార్ బాషా, కృష్ణయ్య, ఆంజి, బ్రహ్మయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, జయరాం పాల్గొన్నారు.

ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలి

– సమావేశంలో జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్

ప్రజాశక్తి - మైదుకూరు

జిల్లా వ్యాప్తంగా మార్చి 9న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా పోలీసు అధికారులు, న్యాయవాదులు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ముందస్తు జాతీయ లోక్ అదాలత్ సమావేశాన్ని మైదుకూరులో న్యాయవాదులు, పోలీసు అధికారులతో నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్.ఖాజా మొహిద్దీన్, జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, మైదుకూరు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ సమీర్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు జ్వాలా నరసింహ శర్మ, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పి.వీర వరప్రసాద్, బార్ ప్రెసిడెంట్ పి.నారాయణరెడ్డి, మైదుకూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎస్ఆర్ వంశీధర్ గౌడ్, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, పోలీస్ అధికారులు, ఎక్సైజ్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్



సమావేశంలో మాట్లాడుతున్న పిఒ ఎ.ప్రభాకర్‌రెడ్డి

కష్టపడి చదివి మంచి పేరు సంపాదించాలి

ప్రజాశక్తి - చాపాడు

విద్యార్థులు కష్టపడి చదివి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా ప్రాజెక్ట్ అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రమైన చాపాడులోని కస్తూర్బా పాఠశాలలో పాఠశాల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి అధ్యక్షతన పదవ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పిఒ మాట్లాడుతూ కస్తూర్బా బాలికలకు ప్రభుత్వం విద్యతోపాటు చక్కటి హాస్టల్ వసతిని ఏర్పాటు చేసిందన్నారు. ఎంఇఒ వంశీకృష్ణ మాట్లాడుతూ 10, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కష్టపడి చదవాలన్నారు. మొదటి స్థానంలో నిలిచే విద్యార్థులను ప్రోత్సహిత్సామన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సామాజిక సేవాకర్త శివారెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంజెఎస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ముస్లిం జన సైన్యం సిద్ధాంతాలను ప్రజలులోకి తీసుకెళ్దామని జమ్మలమడుగు జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అల్లం సూర్యనారాయణ తెలిపారు. అల్లం సూర్యనారాయణ స్వగృహంలో బుధవారం ముస్లిం జనసైన్యం (ఎం.జె.ఎస్)సంస్థ వ్యవస్థాపకులు షేక్ అలీ అల్లం సూర్యనారాయణ చేతుల మీదుగా సంస్థ సిద్ధాంతాలున్న కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా రాజకీయాల్లో జవాబుదారీతనంతో నడుచుకుంటూ జనసేన పార్టీ సైద్ధాంతిక విలువలకు కట్టుబడి ప్రజలను జనసేన పార్టీలో మమేకం చేయడంలో ముందుండాలన్నారు. ఎంజెఎస్ వ్యవస్థాపకులను, నాయకులను అభినందించారు. కార్యక్రమంలో ఎంజెఎస్ నాయకులు కరిముల్లా, జిలాన్ బాషా, గౌస్ లాజం, జనసేన సీనియర్ నాయకులు గురుకుమార్, జనసైనికులు కాటమరాయుడు, యోగి, కృపవరం, విజయరాజు పాల్గొన్నారు.

మీడియాపై దాడులు శోచనీయం

ప్రజాశక్తి - వేంపల్లె

మీడియాపై వైసిపి నాయకులు దాడులు చేయడం శోచనీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బాలం సుబ్బరాయుడు, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉత్తన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి వేమా నాగరాజా ఖండించారు. బుధవారం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రంలో హింస పరాకాష్టకు చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షులు బద్రినాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, మైనార్టీ నాయకులు పీరుబాషా, అమర్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : ప్రజాస్వామ్యానికి మీడియా నాలుగవ స్తంభమని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్, కర్నూలు ఈనాడు ప్రాంతీయ కార్యాలయంపై వైసిపి కార్యకర్తలు దాడులు చేయడం అప్రజాస్వామికమన్నారు. పట్టణ కార్యదర్శి తులసీశ్వర్ యాదవ్ కలరు.

రక్తదానమంటే పునర్జన్మనివ్వడమే..

- మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని డాక్టర్ వైయస్ఆర్ మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు రవాణా భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, హెచ్ఒడి డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ కల్యాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ అన్ని దానాలకన్నా రక్తదానం వెల కట్టలేనిదన్నారు. తల్లి జన్మనిస్తే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి స్వచ్ఛందంగా రక్తదానం చేసేదాత పునర్జన్మనిస్తారని తెలిపారు. 18 ఏళ్లు దాటిన యువత ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. శిబిరంలో వెలమవారిపల్లి ప్రాంతంలోని దిలీప్ బిల్డ్ కాన్ లిమిటెడ్ వారి సిబ్బంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువతకు ప్రశంసాపత్రాలు అందజేశారు. శిబిరంలో మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఆది నరేష్, డాక్టర్ షరీఫ్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కేశవ్ కుమార్, డాక్టర్ మహేష్, రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేవతి, డాక్టర్ తనూష, డాక్టర్ లక్ష్మి ప్రసన్న, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, అన్నమ్మల్, అనసూయ, గంగాదేవి పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి పశుగ్రాసం దగ్ధం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్



రోడ్డుపై కాలుతున్న వరిగడ్డి

విద్యుత్ తీగలు తగిలి పశుగ్రాసం కాలిపోయిన సంఘటన మండలంలోని మోరగుడి ప్రధాన రహదారిపై బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ట్రాక్టర్‌లో రైతులు వరిగడ్డిని వేసుకొని తాడిపత్రి రోడ్డు వైపు నుండి జమ్మలమడుగు వస్తున్న సమయంలో మోరగుడి పంచాయతీ బోర్డు దగ్గరికి రాగానే ట్రాక్టర్ తోపునకు పైనున్న విద్యుత్ తీగలు తగిలి మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన ట్రాక్టర్ డ్రైవర్ చాకచక్యంతో ట్రాక్టర్ ట్రాలీని లిఫ్ట్ ద్వారా పైకెత్తి గడ్డిని దారి వెంబడి వదిలేస్తూ వెళ్లాడు. ఇదే సమయంలో అటువైపు పోతున్న పుల్లయ్య అనే వ్యక్తి ఫైర్‌స్టేషన్ సిబ్బందికి సమాచారమిచ్చారు. వెంటనే వారు వచ్చి మంటలను అదుపు చేశారు. వివరాలు తెలియాల్సి ఉంది.

నేడు జయహో బిసి సమావేశం

పులివెందుల టౌన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గురువారం ఉదయం స్థానిక పార్టీ కార్యాలయంలో జయహో బిసి నిర్వహించనున్నట్లు బీటెక్ రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి నియోజకవర్గంలోని బిసి అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వ్యాధిని ద్వేషించాలి.. వ్యాధిగ్రస్తుడిని కాదు

ప్రొద్దుటూరు : సోకిన వ్యాధులను ద్వేషించాలి కాని.. వ్యాధిగ్రస్తులను కాదని చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి ప్రాజెక్ట్ డైరెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగాల ఆదేశాల మేరకు సొసైటీ ఆధ్వర్యంలో కళాకారులు రెండోరోజు బుధవారం పలు ప్రాంతాల్లో వీధినాటకాల రూపంలో ప్రజలను చైతన్యపరిచారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - వల్లూరు

కడప-తాడిపత్రి జాతీయ రహదారి తప్పెట్ల వద్ద లారీ ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం కడప నుంచి కోగటం వెళుతున్న ద్విచక్ర వాహనదారుడు ముందువైపు వెళుతున్న మినీ లారీని ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. గాయపడిన కోగటం గ్రామానికి చెందిన జిలాన్ బాషాను పోలీసులు 108 వాహనం ద్వారా కడప రిమ్స్ తరలించారు. ఎస్ఐ వెంకటరమణ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడిన జిలాన్‌బాషా